సిద్దిపేట సంగారెడ్డి మెదక్

గురువారం 30 అక్టోబర్ 2025 | పేజీలు : 10



# మాజీ మంత్రి హరీష్ రావును పరామర్శించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, ముఖ్య నేతలు

శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 29

తెలంగాణ రాష్ట్ర మాజీమంత్రి సిద్దిపేట నియోజక వర్గం శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు,తండ్రి సత్యనారాయణ రావు అనారోగ్య సమస్యలతో మంగళవారం నాడు తెల్లవారుజామున మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న మెదక్ జిల్లా నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునితా లక్ష్మారెడ్డి తోపాటు శివ్వంపేట మండలానికి చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు,బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలు,నాయకులు, హరీష్ రావు తండ్రి దివంగత సత్యనారాయణ రావు, పార్థివ దేహానికి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తో పాటు జిల్లా ఎంపీపీల ఫోరం మాజీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ,జడ్పిటిసి సభ్యులు పబ్బ మహేష్ గుప్తా,మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్,జడ్పీ మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్,జిల్లా గ్రంధాలయా సంస్థ మాజీ చైర్మన్ చంద్ర గౌడ్,ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి,తదితర పార్టీ ముఖ్య నేతలు హరీష్ రావును పరామర్శించి సంతాపం తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,,దివంగత సత్యనారాయణ రావు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్,మాజీ ఉప సర్పంచ్ రాజీపేట పద్మా వెంకటేష్, నాయకులు వంజరి కొండల్,బాసంపల్లి పోచగౌడ్, ముదగళ్ల లక్ష్మీనరసయ్య, మియ్యాడి సింహం,ముద్ద గళ్ళ రాజు,దొడ్ల అశోక్,లస్కరి గొండ స్వామి తదితరులు ఉన్నారు,



- ఆరుగాలం కష్టపడి పండించిన పంట కల్లాల్లో తడుస్తోంది
- తేమ శాతం తగ్గించేందుకు ఆరబెడితే తడిసి ముద్దైన ధాన్యం
- పంట కోసి పక్షం రోజులైనా ప్రారంభం కాని కొనుగోలు కేంద్రాలు
- చాలీచాలని పరదాలతో రైతులు చేసేదేమీ లేక..
- అకాల వర్షాలతో చేతికొచ్చిన పంట నీటి పాలు
- తెచ్చిన అప్పులు కట్టేది ఎట్లా అంటూ వాపోతున్న రైతన్నలు

2లో

# తడిసిన ధాన్యం.. అన్నదాత కల్లలో దైన్యం.!



## గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి

- బ్రిడ్జి నిర్మాణం బస్సు సౌకర్యం నా లక్ష్యం
- ఎంపీ సురేష్ షెట్కార్ కు వ్యవస్థాపకులు నాగేష్ వినతి

2లో





# తడిసిన ధాన్యం.. అన్నదాత కల్లలో దైన్యం.!

**అందోలు, అక్టోబర్ 29, (ప్రజాజ్యోతి):** ఆరుగాలం కష్టపడి పండించిన పంట కళ్ళాల్లో తడుస్తోంది. ధాన్యం గింజల్లో తేమశాతం తగ్గించేందుకు ఆరబెట్టిన పంట అకాల వర్షాలతో తడిసిపోవడంతో రైతుల కళ్ళల్లో దైన్యం కనిపిస్తోంది. చేతికి వచ్చిన పంట త్వరగా ఎండబెట్టుకుని దాన్యం అమ్ముకుంటే తమ కష్టాలు తీరుతాయి అనుకున్న రైతుల కలలు కల్లలుగా మారుతున్నాయి. చాలా చోట్ల ధాన్యం రహదారుల పక్కన, పొలాల దిబ్బల పైన రాశులుగా పోసి ఆరబెడుతున్నారు. మండల పరిధిలోని ఆందోలు, అన్నాసాగర్, రోళ్ళపాడ్, కన్సాన్ పల్లి తదితర గ్రామాల్లో రైతులు పండించిన పంట నూర్పిడి యంత్రాలతో కోసి సెంటర్ల వద్ద, రహదారుల పక్కన ఆరబెడుతుంటే గత రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షానికి వరి ధాన్యం తడిసి ముద్దయి పోయింది. చాలీచాలని పరదాలతో రైతులు చేసేదేమీ లేక ధాన్యం తడుస్తున్నా చూస్తూ ఉండి పోవాల్సిన పరిస్థితి నెలకొంది.

అకాల వర్షాలతో చేతికి వచ్చిన పంట నీటి పాలు అవుతుంటే చూడలేని రైతన్నలు గుండెలవిసేలా రోదిస్తున్నారు. ఇటీవల మంత్రి దామోదర జోగిపేటలోని మార్కెట్ యార్డులో పిఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినా ఇంకా కొనుగోల్లు పూర్తిస్థాయిలో ప్రారంభించలేదు. కాగా ఐకెపి డిసిఎంఎస్ రైతు సంఘాల ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఇంకా ప్రారంభం కాలేదు. రైతులు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసే ప్రాంతాల్లో ధాన్యం కుప్పలుగా పోసి తేమశాతం తగ్గించెందుకు గత వారం రోజులుగా ఆరబెడుతుండతున్నారు. అర్ధరాత్రి వచ్చిన వానతో సరిపడా పరదా కవర్లు లేక పంట అంతా నీటిపాలైందని రైతులు వాపోతున్నారు. పూర్తిగా తడిసిన ధాన్యాన్ని ఎన్ని రోజులు ఆరబెట్టాలో ధాన్యాన్ని కొనడంలో రైతుల నుండి తరుగు ఎంత తీస్తారో.? తడిసిన ధాన్యం ప్రభుత్వం కొంటుందా? లేదా? అని రైతులు దిగులు పడుతున్నారు. కాగా జోగిపేట్ లోని మార్కెట్



యార్డులో తమ పంటను ఆరబెట్టిన రైతులు భారీగా నష్టపోయారు. భారీ వర్షానికి వడ్లన్నీ నీళ్ల మీద తేలి ఆడుతూ మోరీల వెంట కొట్టుకుపోయాయి. కొనుగోలు కేంద్రం నిర్వాహకులు తమ ధాన్యం త్వరగా తూకం వేసి ఉంటే తమకి ఈ పరిస్థితి వచ్చేది కాదని రైతులు ఆరోపిస్తున్నారు. తడిసిన ధాన్యాన్ని కొర్రీలు పెట్టకుండా.. తరుగు తీయకుండా.. తూకం వేయాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు.

# గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి

- **బ్రిడ్జి నిర్మాణం బస్సు సౌకర్యం నా లక్ష్యం**
- **ఎంపీ సురేష్ శెట్కార్‌కు వ్యవస్థాపకులు నాగేష్ వినతి**

**నారాయణఖేడ్ అక్టోబర్ 29 ( ప్రజా జ్యోతి)** మయి కోడ్ గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు తన వంతు కృషి చేస్తానని , బ్రిడ్జి నిర్మాణం బస్సు సౌకర్యం నా లక్ష్యం పెట్టుకున్నానని, గ్రామం అభివృద్ధి చెందే వరకు ఎమ్మెల్యే డాక్టర్ పట్ల సంజీవరెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్ లకు పనులయ్యే వరకు వాళ్ళ వెంటనే ఉంటానని గ్రామ అభయ స్వచ్ఛంద సేవ సంస్థ స్థాపకులు బిరదర్ నాగేష్ బుధవారం తెలిపారు. సంగారెడ్డి జిల్లామనూర్ మండలం లోని మయి కోడ్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రేవన్న కుమారుడు గ్రామ అభయ స్వచ్ఛంద సేవ సంస్థ స్థాపకులు బిరదర్ నాగేష్ హైదరాబాద్ లోని మినిస్టర్ కార్యాలయం లో మాయికోడ్ గ్రామ ప్రజల తరుపున యువకుల తరుపున

మాయికోడ్ గ్రామ అభివృద్ధి కొరకు ప్రమాదాలు జరుగుతున్న బ్రిడ్జి నిర్మాణం కోసం రోడ్డు, మురుగు కాలువ, బస్సు సౌకర్యం, తాండా రోడ్ నిర్మాణం సంబంధించి అంశాలతో బుధువారం వినతి పత్రం అందించారు.

మాయికోడ్ గ్రామ ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని, ముఖ్యమైన నాలుగు సమస్యలను పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు.

**మనూర్ నుండి మాయికోడ్ వరకు రోడ్డు ప్రమాదకర పరిస్థితి నేలకొందన్నారు.**

మనూర్ మండల కేంద్రం నుండి మాయికోడ్ గ్రామానికి వెళ్లే రహదారి గుంతలు పడి చాలా ప్రమాదకరంగా మారిందని, మనూర్ గ్రామ శివారులో రహదారి పక్కన ఉన్న బావి మూయకపోవడంతో అక్టోబర్ 25న మాయికోడ్ గ్రామానికి చెందిన గుండోల దత్తు బైక్ మీద ప్రయాణిస్తున్నప్పుడు ప్రమాదవశాత్తు ఆ బావిలో పడి ప్రాణాలు కోల్పోయారన్నారు.

ఈ ఘటనతో గ్రామ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని, వెంటనే ఆ బావిని పూడ్చి, రహదారిని సరిచేసి, అవసరమైన చోట బ్రిడ్జి నిర్మాణం చేయాలన్నారు.

## సిర్గాపూర్ లో ఘనంగా వైద్య నారాయణ ధన్వంతరి జయంతి



**సిర్గాపూర్ అక్టోబర్ 29(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలో బుధవారం నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో వైద్య నారాయణ ధన్వంతరి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. నాయి బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు ఎం.రవి కుమార్ వైద్య నారాయణ చిత్రపటానికి పూలమాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి నివాళులర్పించారు. నాయి బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు ఎం.రవి కుమార్ మాట్లాడుతూ...నాయి బ్రాహ్మణుల మూల పురుషుడు వైద్య నారాయణ అని పేర్కొన్నారు. ఇందులో నాయి బ్రాహ్మణ నాయకులు అంజయ్య, సుభాష్, లక్ష్మణ్, నరేష్ పాల్గొన్నారు.

## అకాల వర్షానికి తరిసిన వరి ధాన్యం

**శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 29:**
శివ్వంపేట మండల పరిధిలో గల చిన్న గొట్టిముక్కుల గ్రామానికి చెందిన పట్నం శ్రీనివాస్ మాట్లాడుతు తడిసిన బాధిత రైతుల ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరారు. తడిసిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించా లని,అధికారులను కోరడం జరిగింది.శివ్వంపేట మండల వ్యాప్తంగా తరిసిన బాధిత రైతుల వరి ధాన్యాలను ప్రభుత్వ కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో చిన్న గొట్టిముక్కుల గ్రామానికి చెందిన గుమ్మడి మహిపాల్, గుమ్మడి రాములు, చెన్నా నాయక్ తదితరులు ఉన్నారు.



# మోసపూరితమైన లోన్ ఈ యాప్‌లతో జాగ్రత్తలు పాటించకుంటే బ్యాంకు లోని డబ్బులు మాయం

### కల్హేర్ సీఐ వెంకటరెడ్డి




సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కల్హే ర్. కంగ్టి. నిజాంపేట్. మండలాల కేంద్రాలకు చెందిన రైతులు బ్యాంక్ ఖాతాదారులు కొన్ని సంఘటనలకు పలు రకాల మాయ మాటలతో బురిడీ కొట్టించే
లోన్ యాప్ జాగ్రత్తగా ఉండాలని హెచ్చరికలు చేస్తూ తగు జాగ్రత్తలు సూచనలు తెలియజేశారు , కస్టమర్ కేర్ నంబర్లను గూగుల్ లో అస్సలు వెతకవద్దు. ఆయా సంస్థల అధికారిక వెబ్ సైట్ నుంచి మాత్రమే కస్టమర్ కేర్ నంబర్లను పొందాలి, అపరిచిత నంబర్ల నుంచి ఫేస్ బుక్, వాట్సాప్ ద్వారా వచ్చే వీడియో కాల్స్ కు స్పందించవద్దు.లాటరీ ఆఫర్లంటూ వచ్చే మెసేజ్ లను నమ్మవద్దు.అన్ వెరిఫైడ్ యాప్స్, వెబ్ సైట్స్ అందించే ప్రకటనలు నమ్మవద్దు. వారిచ్చే మోసపూరిత ఆఫర్లకు స్పందించి మోసపోవద్దు.ఓల్స్, 99ఎకర్సా, మేజిక్రిబ్క్స్ లాంటా యాప్స్ లలో ఆర్మీ సోల్జర్లం, ఆఫీసర్లం అంటూ ఎవరైన సంప్రదిస్తే నమ్మి మోసపోవద్దు.పాస్వర్డ్, ఓటీపీ, పిన్ లాంటి వివరాలను ఎట్టిపరిస్థితుల్లో ఎవరికీ షేర్ చేయవద్దు. మీకు లాటరీ తగిలిందంటూ ఎవరైనా మెసేజ్ చేసినా, మెయిల్ పంపించినా స్పందించవద్దు.సైబర్ నేరాలకు గురి అయితే వెంటనే 1930 నంబర్ కు ఫోన్ చేయాలి. లేదా www.cybercrime.gov.in వెబ్ సైట్లో రిపోర్ట్ చేయాలి.

# కర్నూల్ బస్సు ప్రమాదం బాధాకరం. మృతి చెందిన వారికీ ప్రగాఢ సంతాపం

### ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ డి. ఓంప్రకాష్

**కల్హే ర్. 29.అక్టోబర్. ప్రజా జ్యోతి**
సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గ డాక్టర్ డి ఓం ప్రకాష్ మాట్లాడుతూ కర్నూల్ బస్సు దుర్ఘటనలో ప్రాణాలు కూలిపోయిన మృతులకు ప్రగాఢ సంతాపం తెలుపుతూ. వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు ఆయన మాట్లాడుతూ కర్నూల్ జిల్లాలో జరిగిన



దుర్ఘటనాత్మక బస్సు రోడ్డు ప్రమాదం హృదయవిదారకంగా మారిందని ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ డి. ఓంప్రకాష్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి కుటుంబ సభ్యులు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని దేవుడు ప్రసాదించాలని ఆయన ప్రార్థించారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా విషాదాన్ని నింపిందని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డాక్టర్ ఓంప్రకాష్ కోరారు.

## నల్లవాగు గురుకులంను తనిఖీలు చేసిన డిప్యూటీ తహశీల్దార్

**సిర్గాపూర్ అక్టోబర్ 29(ప్రజాజ్యోతి):**
సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని నల్లవాగు (సుల్తానాబాద్) సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల(కళాశాల) ను డిప్యూటీ తహశీల్దార్ హేమంత్ కుమార్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ మేరకు గురుకుల పరిసరాలను పరిశీలించిన ఆయన మెనూ ప్రకారం వండిన వంటకాలను విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని తిన్నారు. ప్రతి రోజూ రుచికరమైన భోజనం అందించాలని హాస్టల్ వార్డెన్ ను సూచించారు. అనంతరం విద్యార్థుల అభ్యాసాన్ని పరిశీలించారు.

